## ఎ. సర్వేశ్వరరావు

'—ఇరవై సంవత్సరాలుగా నిర్మించుకొన్న ఆశాసౌధ మొక్కసారి సిరుగాలి వూపుతో పేకమేడలా కూలిపోయింది. అయితే అన్నాళ్ళుగా నేను నిర్మించుకొంటున్నది పేకమేడ అని తెలిస్తే నాకింత బాధా ఉండేదికాదు; లజ్జా కలిగేది కాదు. బలమైన పునాదులపై పటిష్టంగా నిర్మించిన కాంక్రీటు భవంతిలా నేను భావించుకొన్నాను. ఈనాడు భంగపడ్డాను అయితే ఇన్నిసంవత్సరాలూ ఆ భ్రమతోనే, ఆపోహతోనే ఎలా గడపగలిగావు ఏనాడైనా ఏసహాచమైనా నీబుద్ధిని వికసింప చేయలేదా? అని అడగవచ్చు. లేదు. అన్నాళ్ళూ అపోహతోనే గ్రుడ్డిగానే నా నమ్మకాన్ని పెంచుకున్నాను. నా ప్రేమను విశిమించుకొన్నాను. రాజ్యం పరోక్షంగా, సూచనగా తన అభిప్రాయం తెలియజేస్తున్నా తెలుసుకోలేక అడుగడుగునా ఆమెమాటల్ని మనసునకూ అపార్థం చేసుకుంటూనే, ఆశల్ని పెంచుకున్నాను. అందుకే ఈనాడింత పెద్దదెబ్బ తినాల్సివచ్చింది.

రాజ్యం పుట్టినదాదిగా మా అమ్మా నాన్నా ఆమెను తమకోడలుగా భావించి మురిసిపోతూవచ్చారు. మా అత్తా మామా 'అల్లుడూ!' అంటూ నన్నెంతో అభిమానిస్తూ నా ఆశలకు బీజంపోస్తూ వచ్చారు. అలాగే రాజ్యం 'బావా! బావా!' అంటూ పరిహాసాలాడుతూ అన్నిటా సన్నిహితంగా ఉంటూ, నా ఆరాధనను వృద్ధిచేస్తూ వచ్చింది. కాని ఆ పిలుపులో, చనువులో కేవలం బాంధవ్యమూ అభిమానమేనని నేనెప్పుడూ భావించలేదు. అయితే నేచేసిన పొరపాటు కారణంగా నాలాగే మరో వ్యక్తిని భగ్నహృదయును గావించాను. రాజ్యం, ఇందిర. ఆ అక్కచెల్లెళ్ళిద్దరి యెడా చనువూ అభిమానమూ చూపేవాడ్ని ఇద్దరితోనూ పరిహాసాలాడేవాడ్ని ఇద్దరితోనూ తిరిగేవాడ్ని. కాని ప్రేమించింది ఒకర్నే. రాజ్యాన్ని నేను గుర్తించనట్టే నన్నూ గుర్తించలేక పోయింది ఇందిర. అందుకే నాకు తోడుగా దెబ్బతిని మిగిలి పోయిందది.

రెండుసంవత్సరాల క్రితం మాఅమ్మతో అన్నాడు, మామయ్య 'ఒచ్చిపెళ్ళిసంగతేం చేసావ్ చెల్లెమ్మా! ఈ సంవత్సరం కుదరనట్టుగా కనబడుతోంది ఏమంటే అదింకా చదువుతానంటోంది' అని.

'అలాగే కానీ అన్నయ్యా! వాడూ తొందరపడటంలేదు. ట్రెయినింగు అయిపోవాలంటున్నాడు. అదైపోతే ఏ అడ్డా ఉండదు కదా' అన్నది మా అమ్మ. సరే నను కున్నారు. నే తొందరపడంది రాజ్యం చదువు కోసమే. ట్రెయినింగు అయినా అవక పోయినా పెళ్ళికేం ఆటంకం ? రాజ్యం ఊ అంటే నేనూ సరే అనేవాడినే ఆ ముందురోజే రాజ్యాన్ని కదిపాను.

'పెళ్లి విషయంలో నీ అభిప్రాయమేమిటి రాజ్యం?' అనడిగాను.

పెళ్లి అంటే మా పెళ్ళి అనే ఉద్దేశంలో అడిగాను నేను. కాని రాజ్యం ఏమనుకున్నదో నా కప్పుడేం తెలుసు?

రాజ్యం నవ్వి 'చదువయిపోతేనేగాని నేనేం చెప్పలేను బావా! పెళ్ళన్నది ఎప్పుడన్నా చేసుకోవచ్చు. కాని అభిరుచిపోయాక చదువు సాగడం అసంభవం' అన్నది.

'రైటో!' అనుకున్నాను. అమ్మతో చెప్పి ట్రెయినింగుకి బొంబే వెళ్లిపోయాను. వారానికొక ఉత్తరం వ్రాస్తుండేవాడ్ని. నా రెండేసి ఉత్తరాలకొకటిగా జవాబులు వ్రాస్తుండేదిరాజ్యం. అదీ చెల్లెలితోకలిపి. ఆ రెండూసంవత్సరాలూ అలా ముచ్చటగా గడచిపోయినై. ట్రెయినింగు అయిపోయింది. తిరిగివచ్చాను. రాజ్యం బి యస్సి పరీక్షలు వ్రాసింది. ఇందిర పి. యు. సి. పరీక్షలు వ్రాసింది. నేను ఉద్యోగం ఆర్డర్సుకీ వాళ్ళ రిజల్ట్సుకీ ఎదురుచూస్తున్నాం. ఆరోజు రానేవచ్చింది. నాకు పోస్టింగు ఆర్డర్సూ ఆవేళే వచ్చినై. ఎంతో సంతోషంతో ఆ వార్తతో రాజ్యం దగ్గరకువెళ్లాను.

'పాసయ్యావురాజ్యం! సెకండు క్లాసు వచ్చింది' అన్నాను. కాని నేనూహించినట్టు ఆమె ఏం కూడ సంతోషించలేదు. తేలికగా పెదవి విరిచి 'సెకండ్‌క్లాసా!' అనేసింది.

'ఏదో ఒకటి పాసయ్యావు' అన్నాను. ఇందిర ఫస్టుక్లాసులో పాసయింది. ఆమెనేం అనలేదు నేను ప్రత్యేకంగా. అందుకని బాధపడి 'అదేంటిబావా! నేను పాసయినట్టు కూడ నీకు తెలియదు? ఎంతో అభినందిస్తావనుకున్నాను' అన్నది 'సారీ ఇందూ!' అని 'నీ సంగతేమిటి? పెళ్ళంటావాలేక మీ అక్కలా చదువుతానంటావా?' అనడిగాను నవ్వుతూ.

'నీ యిష్టం బావా!' అనేసింది మర్మగర్భితంగా నవ్వి. తెల్లబోయాను. ఆమె సిగ్గు, ఆమె నవ్వు చూసి.

ఆమె భావం అప్పటికీ నేను అర్థంచేసుకోలేకపోయాను. అలాగే నా మనసునూ అర్థంచేసుకోలేని రాజ్యం నా ప్రేమగోల అంతా విని, ఒకేమాటతో నా ఆశాహర్మ్యాన్ని దభేలుమని కూలద్రోసేసింది.

'క్షమించుబావా!'

అంతే. ఆ ఒక్కమాటే నాఆరాధనకూ, నివేదనకూ సమాధానంగా రాజ్యంనుండి లభించింది. ఇందిర చేసిన విన్నపానికీ అదే జవాబు నేనూ ఇచ్చి బయటపడ్డాను. కాని మా అమ్మా మామయ్యా, లాలూచీ అయిపోయారు. ఎవతోఒకతి అన్నదమ్ముని కూతురు కోడలుకావాలి. అదీగాక రాజ్యం మీదకన్నా ఇందిరమీదే మా అమ్మకు ప్రేమ హెచ్చు. ఏమన్నాఅంటే 'రాజ్యంలా పెంకితనంగా సమాధానమిచ్చేది కాదు ఇందిర.

ఆ చిరిపిదనం వేరు. ఈ అమాయకత్వం వేరు. అందుకే అది కాదన్నా, జానన్నదని నే అంగీకరించింది' మా అమ్మ. కాని నేనెలా సమాధానపడేది?' ఏదో ఒకటి అనుకోవడానికిదేం మనస్సా, యంత్రమా? అయినా నా బాధ ఎవరూ అర్థంచేసుకోలేకపోయారు.

'అంతా నీ యిష్టమేనట్రా! చేసుకుంటానన్నదీ నువ్వే, వద్దంటున్నదీ నువ్వే. ఎలాగా చావడం? ఆ పిల్లేమో నిన్ను చేసుకోనని ఖచ్చితంగా చెప్తోంది. ఈ పిల్లేమో నిన్నుగాకుంటే ఏ బావిలోనో పడి చస్తానంటూ ఏడుస్తోంది. ఏం చేయడం?' అని గయ్యిమన్నాడు మా నాన్న. కాని ఎలాచేసుకోవడం? ఎలా పగిలిన ఈ హృదయాన్ని అతుక్కోవడం? ఎటుచూసినా శాంతిలేదు. మరిచే దారిలేదు. అందుకే ఎవరికీ చెప్పకుండా ఇలా పారిపోయివచ్చేశాను. ఇక వెళ్లే ఉద్దేశం లేదక్కా! అమ్మ ఏడ్వనీ. నాన్న బాధపడనీ, పెళామయ్య చిందులు వేయనీ, అత్త గంతులేయనీ, రాజ్యం బాధపడనీ, ఇందిర ఏడ్వనీ ఏది ఏమైనా, నా నిర్ణయం మారదు. కొన్నాళ్ల పాటు ఇక్కడేఉంటా. నెల్లూరుకు నన్ను పోస్టుచేశారక్కా! అది కాన్సిలుచేసి ఇక్కడకు ట్రాన్సుఫరు చేయమంటూ పిటిషను పెట్టుకున్నాను. గట్టిగా రికమెండుచేయించాను కూడ. రేపో ఎల్లుండో ఆర్డర్సువస్తాయి. నీ కభ్యంతరం లేకపోతే ఇక్కడే ఉంటా. కాని 'నేనిక్కడున్నట్టు ఎవరికీ తెలియనివ్వకూడదు అలాగయితేనే ఉంటాను. లేకపోతే మరో వూరు పోతాను—' అన్నాడు శంకరం. అంతావిని బరువుగా నిట్టూర్చింది శారద, 'అలాగే ఉండు తమ్ముడూ మాకేం అభ్యంతరం?' అని సినిమాలుచూసీ, కథలు చదివీ ప్రేమంటే ఏదో అని భావించుకొంటాం. కాని వాస్తవిక జీవితంలో ప్రేమఅంటే ఏమిటో అనుభవం మీదగాని అర్థంగాదు తమ్ముడూ!' అన్నది.


'కావచ్చు అక్కా! కాని నన్నెలా మనసు మార్చుకోమంటావ్? మరెవరో అయితే పర్వాలేదు కాని ప్రేమించినవ్యక్తి చెల్లెలినే పెళ్లాడి ఎలా శాంతిగా జీవించేది? ఎలా ఆమెను మరువగలిగేది? అది అసంభవం అక్కా!' అన్నాడు బాధగా.

'అసంభవమే అయినా, అనుకొంటే సంభవమూ కాకపోదు తమ్ముడూ! జీవితంలో ఒకనాటి అసంభవ సంఘటనే మరోనాడు సంభవమై సాధారణమవుతుంది విచిత్రమూ, విశేషమూ, వ్యాకులమూ ఏమీగా అనిపించదప్పుడు.' అన్నది.

శంకరం వ్యాకులపాటుగాచూసి తల త్రిప్పేసుకున్నాడు—పదిరోజులు గడిచినై.

'పెదనాన్న ఉత్తరం వ్రాసారు తమ్ముడూ! నువ్వు కనిపించడంలేదనీ, నీకోసం వెదుకు






# హెడన్సా

మూల వ్యాధులకు.

ప్రతి చోట దొరకును



'సంతానకేశరి' బిడ్డలు లేనివారికి

నిర్వీర్యత, మరియు యితర కారణాలవల్ల గలుగు గర్భోత్పత్తి ఆటంకాలను తొలగించి, సంతాన ప్రాప్తికి స్త్రీ పురుషులకు అవకాశం గలిగించును. గర్భ విచ్ఛిత్తి, శిశువు పుట్టిన వెంటనే మరణించుట, అంగ వైకల్యంగల బిడ్డలు పుట్టుట నివారించును.

ధర రూ. 40/— వి. పి. పి. రు. 3/—.

KESARI AUSHADALAYA,
343, Nehru Colony, Palghat-1



నెలకు రు. 500

సంపాదించండి

రు. 115/— విలువగల నేషనల్ ట్రాన్సిస్టర్ విరివిగా విక్రయించి, నెలకు రు. 500/— సంపాదించండి. షరతులకు, శాంపిల్ ట్రాన్సిస్టర్‌కు వ్రాయండి.

AMERICAN AGENCIES (APW)
Post Box 1238, Delhi—6.



తెల్ల వెంట్రుక లుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కానీ "మా కేశ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదటితెల్ల వెంట్రుకలు నల్లనిగా మార్చి, ఆయుష్షైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధి పరుచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—.

Mritunjaya Aushadalaya
(A.P.) P.O Katri sarai (Gaya)


# హిమసుమహారాలు

తున్నామనీ, నాకు కుగాని ఏమయినా తెలిస్తే వ్రాయమని వ్రాసారు. ఏం వ్రాయమంటావు?' అనడిగింది శారద.

కలవరపాటుతో చూసాడు శంకరం. తలపంకించి 'ఏమీ వ్రాయవద్దు అక్కా. నాకేమీ తెలియదని వ్రాయి. అంతే' అన్నాడు.

'అంతేనా!' అని నిట్టూర్చి, 'నీ మనసిక మారదా?' అన్నది బాధగా.

బాధగా చూసాడు శంకరం. 'నన్ను క్షమించు అక్కా!' అన్నాడు మెల్లగా.

'సరే' అని నిట్టూర్చి. 'అయినా అంత పెద్ద ,అబద్ధమాడలేను తమ్ముడూ! ఒక మారువచ్చి వెళ్ళావనీ, ఇప్పుడెక్కడ ఉంటున్నదీ తెలియదనీ వ్రాస్తాను' అన్నది.

'సరే నీయిష్టం.'

'అబద్ధమాడలేక నా జీవితంలో ఒక నాడు అశాంతిని నా చేతులతోనే సృష్టించుకోవాల్సి వచ్చింది. ఈనాడు నిజంచెప్పి నిన్నెందుకు బాధపెట్టాలి? అలాగే వ్రాస్తాను' అని వణుక్కుంటూ వెళ్ళిపోయింది శారద. ఆమెమాటలూ, మూర్తిలోని మార్పూ అర్థంకాక విస్మయాందోళనలతో చూస్తూ ఉండిపోయాడు శంకరం.

* *

'అదృష్టమంటే నీదేనయ్యా! బావా'! చక్కటి ఉద్యోగం ఉజ్జ్వలమైన భవిష్యత్తు నిశ్చింతగా, దర్జాగా గడపాల్సిన రోజులు. 'ఎందుకీ అజ్ఞాతవాసం? నామాటవిని ఇంటికి వెళ్ళి కనిపించు. నీకోసం తపించే ఇందిర కానందం కలుగజేయి. పెళ్ళాడి సుఖంగా తిరిగిరా' అన్నాడు శేషగిరి.

శంకరం బాధగా, నిర్లిప్తంగా చూశాడు.

'అనుభవంమీద చెబుతున్నాను శంకరం!' గంభీరంగా అన్నాడు శేషగిరి, 'ఇలాటి పట్టుదలలవల్ల ఏమీ ప్రయోజనం ఉండదు ఈ వయసులో, అలాటి ఉద్యోగంతో ఎంత కులాసాగా ఉండాల్సింది? కాని నిన్ను చూస్తే ఏమనిపిస్తోంది? నీకూ సుఖంలేక నీవారికీ సుఖంలేక ఎందుకీ జీవితం? ఈ ప్రేమలూ, భగ్నహృదయావేదనలూ కల కాలం ఉండేవికావు. ఏదో ఒకనాడు నువ్వు మారితీరాల్సింది. అప్పుడెప్పుడో ఆ అవకాశం నీకెవరికో ఇచ్చే బదులు ఈనాడు నువ్వంటే అంత ఇదవుతున్న ఇందిరను అనుగ్రహించడమే ఎంతో మంచిది. ఆమె జీవితమూ అర్థవంతమవుతుంది. నువ్వూ ధన్యుడవవుతావు.' అన్నాడు.

శంకరం బాధగా చూసాడు. లేచాడు 'క్షమించండి' అన్నాడు.

'ఆగు, లేవకు నిజమైన ప్రేమ అర్థవంతమైన అనుభూతిలో ప్రస్ఫుటమవుతుంది కాని ఆ అనుభూతులేవీ నీలో ప్రస్ఫుటంకావడంలేదు. కాని ఒకటాలోచించు. ఇందిర భవిష్యత్తు ఏమవుతుంది?' గంభీరంగా ప్రశ్నించాడు గిరి.

'ఏమైనాగానీ ఆమె భవిష్యత్తుకు నేను బాధ్యత వహించలేను. అది నాశక్తికి మించిన పని' అని గంభీరంగా శూన్యంలోకి చూశాడు శంకరం.

'ఎందుకని?' నివ్వెరపోయాడు శేషగిరి. 'బహుశా నువ్వు ప్రేమించనందుకు అవునా!' అని చిన్నహాసం చేశాడు, 'తమాషా ఇక్కడే ఉంది శంకరం! ఒక్కవిషయం ఆలోచించు ఆవ్యక్తి, మనసూ, ఉనికీ తెలిసినది కాబట్టి నువ్విలా అనగలిగావు. కాని తెలియని వ్యక్తి అయినవాడు ఏమవుతుంది? ఆమె భవిష్యత్తు కెవరు బాధ్యత వహిస్తారు? నువ్వర్థంచేసుకోలేకపోయినా ఆమె నిన్నర్థంచేసుకోవాలి. నీకోసం జీవించాలి. నీకోసం నిన్ను ప్రేమించాలి. రాని నవ్వు నీకోసం తెచ్చుకొని నీ తృప్తికోసం నవ్వాలి. తన మనసూ, వునికీ అన్నీ నీకోసం మార్చుకోవాలి. ఇటు నిన్నూ మార్చాలి అటు తననూ మార్చాలి. మారుతుంది కూడ. అక్కడే మనం స్త్రీముందు తల వొంచాల్సి వస్తోంది శంకరం. అనాదిగా చరిత్రలో మన కెదురువచ్చే ప్రేమవాదంతాల మధుర ఘట్టాలివే' అన్నాడు. శంకరం అర్థంగాని చూపులు చూసాడు.

'అబల అనుకున్న ఆడది మనకన్నా సబల అయేది ఇక్కడే' అని 'ప్రేమ అనేది ఒక మత్తులాటిది శంకరం! అది విడిపోతే ఏమీలేదు. పరిణామాలన్నా ఒకటే. అయినా పురుషుడు స్త్రీతో ఆ మార్పు సమానంగా భావించి భరించి సహించలేడు.'

దెబ్బతిన్నట్టుగా చూసాడు శంకరం.

'మీరనేదేమిటో నాకర్థంగావడం లేదు బావగారూ!' అన్నాడు.

నవ్వాడు గిరి, 'అర్థమవుతుందని నేననుకోను శంకరం! అసలు స్త్రీనే నువ్వర్థం చేసుకోడంలేదు. నేను చెప్పింది స్త్రీకి సంబంధించిన ఒక చిన్నవిషయం మాత్రమే' అన్నాడు. శంకరానికి కోపంవచ్చింది. మాటాడలేకపోయాడు. ఉడుకెత్తి శూన్యంలోకి చూడసాగాడు.

'రాజ్యలక్ష్మిని ప్రేమించావు నువు. కాని ఆమె అభిమానాన్ని; చనువునూ అపార్థం చేసుకొని అలా భావించావు. అదే భావనలో ఇందిర నిన్ను ఆశించిందికాని నీ నేరానికి నువ్వనుభవించే శిక్షకన్నా ఆమె కెక్కువ విధిస్తున్నావ్. ఎంత అన్యాయమిది!'

శంకరం హృదయం లజ్జావమానాలతో ఉడుకెత్తిపోయింది.

'ఇందిరపై అభిమానంతో మీరు నన్నవమానించాలని చూస్తున్నారు బావగారూ! కాని నాపరిస్థితి మీరర్థం చేసుకోవడంలేదు. సరే దానికి నేను బాధపడటం లేదు. ఏమంటే, ప్రేమించేవారికే ప్రేమ అర్థమవుతుంది అంతే' అన్నాడు.

శేషగిరి దెబ్బతిన్నట్టయ్యాడు. ముఖం వివర్ణమయింది.

'ఆగు శంకరం. ఒక్కమాట. ఆగు' అని తలపంకించి 'ఆ భావం నీలో ఎలా పుట్టిందో నా కర్థంగావడంలేదు. సరే పోని అయినంతలో ఏమీ నష్టం వాటిల్లలేదు' అని శంకరం ముఖంలోకి చూస్తూ చెప్పసాగాడు.

'నువ్విక్కడకు వచ్చావు. అజ్ఞాతవాసం చేయాలనుకున్నావు. కాని నీచేష్ట నాకు సుతరామూ యిష్టంలేదు. ఏమంటే ప్రేమ యొక్క పూర్ణస్వరూపం నీకంటె నాకు బాగా తెలుసు. కాని మీ అక్క నా వాదాన్ని కాదంది. సరే అనుకున్నాను మీ నాన్నగారి నుండి ఉత్తరం వచ్చింది. మీ అక్క ఏమేమో వ్రాసింది. ఆమె ఉద్దేశమేమిటో నా కర్థంగాలేదు. బహుశా — రాజ్యంలో మార్పును ఆశించిందేమో! ఆశమంచిదే కాని అలా జరుగదు. అని నాకుతెలుసు. అదేచెప్పాను. పరిస్థితి విషమించకముందే మీ ఆశాక్రీడలు ముగించుకోండి అని హెచ్చరించానుకూడా. కాని నెలతిరిగేసరికల్లా శుభలేఖ వచ్చింది.'

త్రుళ్ళిపడ్డాడు శంకరం.

'అవును మమ్మల్ని తప్పకుండా రమ్మని కోరుతూ ఉత్తరంకూడా వ్రాసారు మీ మామయ్య. అదివిని మనోభంగపడి బాధపడతావని చెప్పలేదు. నీకోసమే పెళ్ళికికూడ వెళ్ళలేదు.'

సంశయాందోళనలతో చూసాడు శంకరం.

'నమ్మలేక పోతున్నావుకదూ! కాని నమ్మలేనిదంతా ముందేఉంది.' అని 'వరుడు ఎవరో తెలుసా? మీ మామయ్యకు గర్భశత్రువైన మీ పెదనాన్నగారబ్బాయి హరిప్రసాద్' అన్నాడు గిరి స్థిరంగా.

నిశ్చేష్టుడే అయ్యాడు శంకరం.

గిరి నవ్వి డ్రాయరులోంచి ఒక శుభలేఖ తీసియిస్తూ 'ఇదంతా మీ రాజ్యలక్ష్మి ఆ ప్రసాద్‌ను ప్రగాఢంగా ప్రేమించి, పట్టుబట్టడంవల్లే జరిగిందట. ఇదిగో ఈ ఉత్తరంకూడ చదువు' అని అవిరెండూ అతని కందించి మెల్లగా వెళ్ళిపోయాడు శేషగిరి.

హతబుద్ధిలా వాటినందుకొని కుర్చీలో కూలబడి పోయాడు శంకరం.

'ఏమిటిది? రాజ్యం ప్రసాద్‌ను ప్రేమించిందా? ఎలా ప్రేమించింది? తనకన్నా వాడెందులో ఎక్కువని? చదువులోనా, అందంలోనా, ఆస్తిలోనా? ఛీ! ఛీ! ఆ నీచుణ్ణి ప్రేమించి ప్రేమనే అవమానపరిచావు రాజ్యం!' లజ్జావేశంతో విలపించి పోయాడు శంకరం.

* * *

'అక్కా!' పిలిచాడు శంకరం.

కాఫీ ఇచ్చి వెళుతున్న శారద ఆగి చూసింది.

'ఏమిటి తమ్ముడూ' అనడిగింది.

'మరేం లేదక్కా!.అని నాకు 'క్వార్టర్సు' ప్రత్యేకించారు. వెళ్ళిపోదా మనుకుంటున్నాను' అన్నాడు.

తెల్లబోయింది శారద. 'అదేంటి తమ్ముడూ! నీకిక్కడ ఉండటం ఇష్టం లేదా?' అన్నది.

'ఛఛ! అదేం కాదక్కా. అద్దెలేకుండా 'క్వార్టర్సు' చక్కని సదుపాయాలు.'

'సరే' అని తలపంకించి అటుతిరిగి 'కానికోపంతోమాత్రంవెళ్ళవద్దు తమ్ముడూ! మొన్న మీ బావగారేదో అన్నారని —' బాధపడి అనేంతలో.

'ఛీఛీ! అదేంకాదక్కా! అయినా బావగారేమన్నారని? ఏవో సామాన్యాలుగానే మేం మాట్లాడుకున్నాం.' అనినవ్వి 'అలాటిదేం లేదక్కా పెద్దఇల్లు చాల సదుపాయంగా ఉంటుంది. ఇంత అద్దెఇచ్చుకొని ఈ యింట్లో బాధపడటం దేనికి? మన మందరం పోపిద్దు' అన్నాడు.

'సరే'లని తలపంకించి, 'మాటిమాటికి నిన్ను మార్చాలని మేమేదో అంటున్నామని కోపంతోమాత్రం వెళ్ళవద్దు తమ్ముడూ! నువ్వు ఇక్కడ ఉన్నందువల్ల మాకేం కష్టం లేదు. నష్టమూలేదు. నీకు కష్టమైతే మాత్రం ఉండమని బలవంతం చేయలేను తమ్ముడూ! తప్పకుండా వెళ్ళిపో నువ్వెక్కడున్నా సుఖంగా ఉండటమే మాకు కావల్సింది' అన్నది.

'అక్కా!'. బాధగా చూసాడు శంకరం.

'అవును. నీవిషయం నాకలానే అనిపిస్తోంది తమ్ముడూ! నువ్వుమారినా, ఎవర్ని పెళ్ళాడినా మాకు ఒరిగేదేంలేదు. ఏంచేసినా, ఏమనుకొన్నా నీకోసమే' అని ఆగి 'కాని ప్రేమించి విఫలమైన ఆడదాని భవిష్యత్తు ఎలాటిదో నీకు తెలియదు తమ్ముడూ! ఎంతదుఃఖానికీ, అశాంతికీ, అవమానాలకూ గురవాల్సి వస్తుందో నువ్వూహించలేవు. నేనూ ఒకప్పుడనుభవించాను. అందుకే ఇందిరపట్ల అంత సానుభూతితో బాధతో నామనసు తల్లడిల్లిపోతూఉంది' అన్నది రుద్ధస్వరంతో.

'అక్కా!' నిశ్చేష్టుడయ్యాడు శంకరం.

'పెళ్ళికిముందు నేనూ ప్రేమించాను. గొప్పవారినే ప్రేమించి భంగపడ్డాను. కలవారితో చెలిమి ముళ్ళతో ముచ్చట అని తెలుసుకోలేకపోయాను. పేదనై పెన్నిధినెందుకు ప్రేమించానా అని వాలో నేను పశ్చాత్తాపంతో కృంగిపోవాల్సి వచ్చింది. అయితే వారు కఠినులుకారు. శిలాహృదయులూ కారు వారి నేరమేంలేదు. అందుకే విధిని నిందిస్తూ సమాధానపడ్డాను. ఈ పెళ్ళి అయింది కాపరానికి వచ్చాను. కాని వారూ అంతే. ఎవరినో ప్రేమించారు. భగ్నహృదయులయ్యారు. నాకు తోడయ్యారు. వారు తన ప్రేమగాథనంతా నాకు వివరించి

చెప్పారు. బాధపడి అన్నారు. 'నీ ధోరణీ అలానే ఉంది శారదా! నిజంకదూ!' నువ్వా ప్రేమించి దెబ్బతిన్నావు కదూ! అనడిగారు. ఏంచెప్పాలి నేను? నిజంచెబితే నా జీవిత మేలా మారుతుంది? అలాగని వారిముఖం చూస్తూ అబద్ధమెలా చెప్పగలను? చెప్ప లేకే నిజం చెప్పాను. ఫలితం సంవత్సరం పాటు వారికి దూరం కావల్సివచ్చింది. తర్వాత వారి మనసుమారో, అవసరమయ్యో, పెద్దలమాట కాదనలేకో, ఏదో జరిగి మళ్ళీ కలుసుకున్నాం. కాని ఇది ఎంత అన్యాయమో చూసావా తమ్ముడూ!—'

మగవాడు ఎందరినైనా ప్రేమించవచ్చు. ఎన్నిమార్లైనా భగ్నహృదయుడు కావచ్చు. అలాగని బాహాటంగా చెప్పుకుంటూనే ఎవరి నైనా పెళ్ళాడవచ్చు. కాని ఆడదానికా హక్కులేదు. ఒకర్నే ప్రేమించాలి. ఆ ప్రేమించినవారినే పెళ్ళాడాలి. వారినే సేవించాలి, పూజించాలి. వారి కోసమే బ్రతకాలి. బ్రతుక్కాలి, చావాలి. అంతకంటె ముక్తిలేదు. మున్పెన్నడోచేసిన పాపానికిది శాపం తమ్ముడూ! అంతే' అని శంకరానికి చేరు వగొచ్చి 'ఈనాడు ఇందిర నిన్ను ప్రేమిం చింది. నువ్వు రాజ్యాన్ని ప్రేమించి దెబ్బ తిన్నావు ఇక జీవితంలో ప్రేమమాటే ఎత్త నని, ఆడదాని ప్రవర్తనద్వని మన్ననగలవు. అన్నమాటకు నిలవగలవు. సమాజమూ హర్షిస్తుందని. కాని ఆడదానికే హక్కూ, అహంకారంలేవు తమ్ముడూ ఇష్టం ఉన్నా లేకపోయినా ఎవర్నో పెళ్ళాడితీరాలి. వారి కోసం తనబాధ దాచుకొంటూ నవ్వుతూ తేనెప్పనంగా బ్రతకాలి. ఆబాధ నాకు తెలుసు తమ్ముడూ! అందుకే ఈనాడు ఇంత ఇదిగా ఇందిర తరఫున ప్రాతినిధ్యం వహించి నిన్ను వేడుకొంటున్నాను. నీమనసు మారదా? దానికోరిక తీరదా! తమ్ముడూ!' అని కన్నీళ్ళతో అతని ముఖంలోకి చూసింది. వివశించిపోయాడు శంకరం.

* * *

ఆఫీసుకి అప్పుడేవచ్చాడు శంకరం. టేబిలుపై ఒకప్రక్క రిజిస్టరూ, మరో ప్రక్క ఉత్తరాలు దొంతులుగా ఉన్నై. రిజి స్టర్లుచూసి సంతకాలుచేసేసి ప్రక్కన పెట్టేసాడు. ఉత్తరాలు చూస్తుంటే ఒక కవరుమీద 'పెర్సనల్ అండ్ కాన్ఫిడెన్షి



యల్' అనివుంది. క్షణం ఆలోచించాడు. కవరు చించాడు. దస్తూరీ సుపరిచిత మైంది. విస్మయంతో ఉత్తరాన్నొకసారి పరికించాడు. రాజ్యలక్ష్మి వ్రాసిందది.

'ఏం వ్రాసింది? నా అడ్రసు ఎలా తెలిసింది?' అని ఆత్రంగా చదవసాగాడు.

'బావా!

నువ్వక్కడ ఉంటున్నట్లు నాకు మొన్ననే తెలిసింది. అంతేకాక, ఇల్లు విడిచిన దాదిగా నేటివరకు మీ అక్కగారైన శారదాదేవిగారి ఇంటనే ఉంటున్నట్లు తెలిసింది. దానికి నాకేం ఆశ్చర్యంలేదు. కాని మామయ్య వ్రాసిన ఉత్తరానికి మీ అక్కగారు వ్రాసిన జవాబూ, మా పెళ్ళికి ఆ దంపతులు రాకపోవడం చూస్తే ఇదంతా కావాలనే చేసినట్లు తెలిసిపోతూనే ఉంది. అనవసరమూ, అసంగతమూ, అకారణమూ అయిన ద్వేషంతో మామీద ఇలా పగ సాధించాలనుకొంటున్నదన్నమాట. మీఅక్క.'

'పగ!' విస్మితుడయ్యాడు శంకరం.

'నా సౌర్యం చిన్నాన్ను ఆ మహాను భావురాలిని చేసుకోమంటూ అప్పుడడిగా రట. ఏదో కారణాంవల్ల మా నాన్నా తాతయ్యా ఒప్పుకోలేదు— ఇప్పుడది మన సులో ఉంచుకొని—'

'అర్థమైంది. హుఁ.' చీత్కారంచేసాడు శంకరం. వ్యధాభావాలతో అతని రక్తం ఉడుకెత్తిపోయింది.

'మీరింత నీచులని నేనెప్పుడూ అనుకోలేదు రాజ్యం! ఛీ! ఛీ! మీభావాలూ, అభిమానాలు అవసరాలూ ఎంత సంకుచితం!' ఉత్తరాన్ని నలిపేసి బేస్కెట్‌లోకి విసిరేసాడు.

.....'అక్కా!' పిలుస్తూ గదిలోకి వచ్చాడు శంకరం. శారదా, శేషగిరి గదిలో ఉన్నారు. నవ్వుతూ ఏదో మాట్లాడు కుంటున్నారు.

'సారీ!' అని వెనక్కి తిరిగిపోయాడు శంకరం.

శేషగిరి పకపకనవ్వి 'పర్వాలేదులేవోయ్ ఇంకా ప్రొద్దుపోలేదులే' అన్నాడు. శారద సిగ్గుతో ముడుచుకుపోయింది.

'ఛీ! వాళ్ళండి మాటలు' అన్నది మంచం దిగవచ్చి కుర్చీలో కూర్చుని.

'ఊఁ ఏమిటోయ్ ఏమిటిలా హఠా త్తుగా వేళగానివేళ పరుగెత్తుకు వచ్చావ్. కొంపతీసి మీ వదినగారు వస్తు న్నారా ఏం?' అన్నాడు గిరి. శంకరం నవ్వాడు. 'లేదు బావగారూ! రేపు వైజాగ్ వెళ్ళాలి' అన్నాడు.

'దేనికోయ్?' విస్మయంగా అడిగాడు శేషగిరి.

శంకరం చిర్నవ్వుతో 'నేనిక్కడ ఉంటు న్నట్లు మామాడికి చెప్పాలి. మా మామ య్యతో మాట్లాడాలి. తనను చేసుకోడానికి ఒప్పుకున్నట్లుగా ఇందిరతో చెప్పాలి అందుకు' అన్నాడు.

'అరిసి! అదేమిటోయ్ అలా హఠాత్తుగ మాటిపోరావ్!' విస్తుపోయాడు శేషగిరి. శారద తృప్తిగా నవ్వుకొంది.

'మా అక్క మాటకోసం బావగారూ!' అని శారదవంకచూసి:

'నీమీద ద్వేషంతో, కోపంతో విపరీతార్థం చేసుకొని ఇంతకే కారణం నువ్వేనని నిందిస్తూ అసంబద్ధమైన ఆరోపణలు చేస్తున్న అభిమానం దగ్గరికి నిన్నే రాయ బారిగా పంపాలనుకుంటున్నాను ఆ కోర్కె 'మీరు నన్ను పేక్షించినా నేను పేక్షించ లేదు. పేదవాణ్ణే అయినా, మంచి, మనసూ, మమతా నాకున్నాయి. నీలా డబ్బునే ప్రేమించి గౌరవించే సంస్కారం నాకు లేదు. అందుకే నా తమ్ముణ్ణి నచ్చింది నీకా కప్పగిస్తున్నాను' అని నువ్వే చెప్పాలని నేను వాంఛిస్తున్నానక్కా!' అని టేబులోంచి నలిగిన కాగితంతీసి శేషగిరి కందించి 'ఇది చదువుబావా! మీవారి బుద్ధులు గమనిం చండి. ఆవేళ మా మామయ్యను వెనకేసుకు వచ్చారు. వారిబుద్ధి ఇప్పుడు మెచ్చుకోండి. శత్రువునేకాదు డబ్బుంటే బురదలో పొర్లాడే పందినైనా నెత్తిన పెట్టుకొని పూజిస్తారు.' అన్నాడు. శారద నిట్టూ ర్చింది. 'కూర్చో తమ్ముడూ! నీకు కాఫీ తీసుకువస్తాను' అని లేచి లోపలకు వెళ్ళి పోయింది.